విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న మెదక్‌టుడే దినపత్రికలో విలేకరులుగా పనిచేయుటకు బ్యూరో, మండలలా , జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహావంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

RNI NO,TELTEL/2023/88524
మెదక్ టుడే
తెలుగు దినపత్రిక MEDAK TODAY

Call us now!
9494117870



RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY

తెలుగు దిన పత్రిక...

శుక్రవారం, ఆగష్టు 29 2025 | మెదక్ | పేజీలు :4 వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 313


# తెలంగాణ వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం రేవంత్ రెడ్డి ఏరియల్ సర్వే



**కామారెడ్డి, ఆగస్టు 28:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు పడుతున్నాయి. కుండపోతగా కురుస్తున్న వానలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కామారెడ్డి, మెదక్, సిద్దిపేట, నిజామాబాద్ వరదలతో పలువురు చిక్కుకుపోయారు. ఈ నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం) ఏరియల్ సర్వే నిర్వహించారు. సీఎం బృందం బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి బయల్దేరి కామారెడ్డి జిల్లాకు చేరుకున్నారు.సీఎం రేవంత్‌రెడ్డి వెంట మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎస్, డీజీపీ జితేంద్ర తదితరులు ఉన్నారు. ముందుగా ఎల్లంపల్లిలో సీఎం రేవంత్ ఏరియల్ సర్వే నిర్వహించారు. కామారెడ్డి జిల్లాలో భారీ వర్షాలపై సమీక్షించారు సీఎం రేవంత్‌రెడ్డి. అనంతరం మెదక్, పెద్దపల్లి జిల్లాలో సీఎం బృందం ఏరియల్ సర్వే చేసింది. అనంతరం వరదలపై అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ కు గోదావరి జలాలు గుండెకాయ అని ఉద్ఘాటించారు. కాళేశ్వరం ఘోష్ నివేదికపై అసెంబ్లీలో చర్చకు పెట్టామని, మామ అల్లుడు ఎన్ని కుట్రలు చేసిన పాపాలు పోవని విమర్శించారు. నీళ్లు నింపుతే గ్రామాలే కొట్టుకపోతాయని చెప్పుకొచ్చారు. మేడిగడ్డ అన్నారం, సుందిళ్ల ప్రాజెక్ట్‌లో లోపాలు ఉన్నాయని వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో సాంకేతిక వైఫల్యం ఉందని తెలిపారు. డిజైన్లు, నిర్మాణం, నిర్వహణ లోపం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రాత్రిపగళ్ళు అని తేడా లేకుండా.. కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. వర్షాల కారణంగా పలు జిల్లాలు జలమయం అయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లో వరద చేరడంతో.. ప్రజలు జలదిగ్బంధంలో చిక్కుకుపోయారు. వాగులు, నదులు పొంగిపోర్లుతున్నాయి. రహదారులపై భారీగా నీరు చేరడంతో రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో రవాణా సౌకర్యాలు దెబ్బతిన్నాయి. రోడ్లు జలమయం కావడంతో పాటు రైళ్లు కూడా రద్దు అయ్యాయి.మెదక్ జిల్లాలో ఎన్నడూ లేని విధంగా అత్యధికంగా 30.1 సెం.మీ వర్షపాతం నమోదైంది. హావేలిఘనాపూర్ మండలం సర్దనలో 30 సెంటీమీటర్ల కుండపోత వాన కురిసింది. నాగపూర్‌లో 27 సెం. మీ వర్షపాతం నమోదైంది. చేగుంటలో 22 సెం. మీ, రామయం పేట మండలాల్లో 20 సెం. మీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. రాత్రి నుంచి తెల్లవారుజాము వరకు ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తోంది. ఈ మేరకు మెదక్ నుంచి బోధన్, బాన్స్‌వాడ వైపు బస్సు సర్వీసులు నిలిపివేసినట్లు అధికారులు ప్రకటించారు. రామాయంపేట మండలంలో వర్షం ధాటికి పలు కాలనీలు జలమయం అయ్యాయి. కాలనీలో చిక్కుకున్న ప్రజలను అధికారులు రక్షిస్తున్నారు.కామారెడ్డి-మెదక్ సరిహద్దుల్లోని పోచారం డ్యామ్‌కు ముప్పు పొంచి ఉండటంతో.. ముందుజాగ్రత్తగా హవేలిఘనపూర్ మండలం సర్దన, జక్కన్నపేట గ్రామాల్లోని లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు ఖాళీ చేయించారు. హవేలిఘనపూర్ శివారులోని ఓ ఫంక్షన్ హాల్లో పునరావాస కేంద్రాలు ఏర్పాటుచేసి అక్కడికి తరలించారు. రెండు గ్రామాల ప్రజలు అర్ధరాత్రి సమయంలో ఇళ్లను వీడి పునరావాస కేంద్రానికి చేరారు. భారీ వర్షాల నేపథ్యంలో ఇవాళ(గురువారం) జిల్లాలో అన్ని విద్యాసంస్థలకు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సెలవు ప్రకటించారు. అత్యవసరం అయితేనే జిల్లా ప్రజలు ఇండ్ల నుంచి బయటికి రావాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో కంట్రోల్ రూమ్ నంబర్ **9391942254** కాల్ చేయాలని కోరారు.మధ్య తెలంగాణ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలో ముసురు పట్టిన వాతావరణంతో పాటు అప్పుడప్పుడు భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయి.

## రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కార్యాచరణతో ముందుకెళ్లాలి



**హైదరాబాద్, ఆగస్టు28:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు. భారత హోం మంత్రిత్వ శాఖ వర్షాలపై మానిటరింగ్ చేస్తోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి అవసరమైన ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది అన్ని జిల్లాల వారీగా అందుబాటులో ఉన్నారని చెప్పుకొచ్చారు.ఏబీఎన్ కిషన్‌రెడ్డి మాట్లాడారు. తాను కేంద్రానికి అన్ని విషయాలు చెబుతున్నానని వెల్లడించారు కిషన్‌రెడ్డి.ఉత్తర తెలంగాణలోని చాలా జిల్లాల్లో జాతీయ రహదారులు దెబ్బతిన్నాయని కిషన్‌రెడ్డి వివరించారు. పలు చోట్ల రైల్వేలైన్లు దెబ్బతిన్నా యని.. వీటిని రెగ్యులర్‌గా మరమ్మతులు చేసేలా చూస్తున్నామని చెప్పుకొచ్చారు. తెలం గాణలో మరో రెండు రోజులు భారీగా వర్షాలు పడే అవకాశం ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కార్యాచరణతో ముందుకు వెళ్లాలని దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్ ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని తెలిపారు. వాటర్ వర్క్స్ డిపార్ట్‌మెంట్‌లో నిధులు లేకపోవడంతో చిన్న చిన్న పనులు కూడా సకాలంలో జరగడం లేదని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## చైనా పర్యటనకు ప్రధాని మోదీ జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక సమావేశం




**న్యూ ఢిల్లీ :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈనెల చివర్లో చైనా పర్యటనకు వెళ్లనున్న విషయం తెలిసిందే. 31 నుంచి సెప్టెంబర్ 1 వరకూ.. రెండు రోజుల పాటూ చైనాలో ప్రధాని పర్యటించనున్నారు. అక్కడ టియాంజిన్ లో జరగనున్న షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. ఈ పర్యటన సందర్భంగా తొలిరోజు అంటే ఆగస్టు 31న చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో మోదీ ద్వైపాక్షిక సమావేశం నిర్వహించనున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి.కాగా, ప్రధాని మోదీ చైనాలో పర్యటించడం ఏడేళ్లలో ఇదే తొలిసారి. చివరిసారిగా 2018లో పర్యటించారు. అనంతరం చైనా అధ్యక్షుడు 2019లో భారత్‌లో పర్యటించారు. ఆ తర్వాత 2020లో లద్దాఖ్ సరిహద్దుల్లో భారత్-చైనా సైనికుల మధ్య ఘర్షణతో ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఆ తర్వాత నిరుడు అక్టోబర్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సులో ప్రధాని మోదీ చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమావేశమయ్యాక ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల పునరుద్ధరణ జరిగింది. నేరుగా విమాన సర్వీసులు, కైలాస్ మానసరోవర్ యాత్రను పునరుద్ధరించేందుకు ఈ సంవత్సరం జూన్‌లో ఇరు దేశాలు అంగీకరిం చాయి. భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అదనపు సుంకాల వేళ మోదీ చైనా పర్యటనకు ప్రాధా న్యత సంతరించుకుంది.ప్రధాని మోదీ రష్యా అధ్యక్ష ుడు వ్లాదిమిర్ పుతిన్ సహా మధ్య, పశ్చిమ, దక్షిణ, ఆగ్నేయాసియా దేశాలకు చెందిన దాదాపు 20 మందికిపైగా ప్రపంచ నాయకులకు ఈ ఎస్‌సీఓ సమ్మిట్‌లో పాల్గొనే ందుకు ఆహ్వానం అందింది. సదస్సు సందర్భంగా మోదీతోపాటు రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ రెడ్‌కార్పెట్ వేసి స్వయంగా ఆహ్వానించను న్నారట. ఇక చైనా పర్యటనకు ముందు ప్రధాని మోదీ జపాన్ వెళ్లనున్నారు. ఈ నెల 30న జపాన్‌లో పర్యటించిన అనంతరం రెండు రోజుల పర్యటన కోసం ప్రధాని చైనా వెళ్తారు

## సిరిసిల్ల పర్యటనలో కేటీఆర్‌కు ఎదురుపడ్డ బండి సంజయ్



**రాజన్న సిరిసిల్ల :** రాజన్న సిరిసిల్ల జిల్లా నర్మాలలో ఆసక్తికర ఘటన చోటు చేసు కుంది. నర్మాలలో వరద బాధితులను పరామ ర్శించి వస్తుండగా కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎదురుపడ్డారు. బండి సంజయ్‌ను చూడగానే ఆయన కాన్వాయ్ వద్దకు కేటీఆర్ వచ్చారు. కేటీఆర్ వద్దకు వచ్చిన బండి సంజయ్ అభివాదం చేశారు. బాగున్నారా అంటూ ఒకరికొకరు పలుకరిం చుకున్నారు. కష్టపడుతున్నవంటూ ఈ సంద ర్భంగా బండి సంజయ్‌ను ఉద్దేశించి కేటీఆర్ వ్యాఖ్యానించారు. అనంతరం నర్మాల బాధిత లనుపరామర్శించేందుకు కేటీఆర్ వెళ్లిపోయారు.

## నేను బతికున్నంత వరకు ఎవరి ఓటు హక్కును హరించనివ్వను



**బిహార్ :** బిహార్‌లో మొదలైన ఓటర్ల పునఃసమీక్ష వివాదం ఇప్పుడు ఇతర రాష్ట్రాలకు వ్యాపిస్తున్న ట్లు కనిపిస్తోంది. తాను బతికున్నంత వరకు ప్రజల ఓటు హక్కును హరించనివ్వను అని బంగాల్? ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నొక్కిచెప్పారు. ఈసీ తమ అధికారులను బయపెడుతోందన్నారు. ఈసీ పరిధి కాలం కేవలం మూడు నెలలు మాత్రమేనని గుర్తుచే శారు. ఓటర్ల జాబితా నుంచి ఓటర్లును తొలగిం చాలనే లక్ష్యంతో బీజేపీ సర్వేలు నిర్వహిస్తోందని ఆరోపించారు. ఇందుకు ఇతర రాష్ట్రాల నుంచి దాదాపు 500 పైగా బృందాలు బంగాల్?లో మోహరించిందని మమతా పేర్కొన్నారు. ఈ మేరకు తృణమూల్ విద్యార్థి పరిషత్ (టీఎంసీపీ) వ్యవస్థాపక దినోత్సవం సందర్భం గా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మమతా బెనర్జీ కీలక ప్రసంగం చేశారు.'ఓటరు లిస్టులో మీ పేర్లు ఉన్నాయా? లేక తొలగించారా? అనేది మీరు తనిఖీ చేసుకోవాలి. మీకు ఆధార్ కార్డులు ఉన్నాయా అనేది నిర్ధారించుకోవాలి' అని మమతా ర్యాలీలో అన్నారు. ఎన్నికల సంఘం తమ రాష్ట్ర ప్రభుత్వ అధికారులను భయపెడుతోందని అన్నారు. వారి అధికార పరిధి (ఎన్నికల సమయంలో) కేవలం మూడు నెలలు మాత్రమేనని, ఏడాది పొడవునా కాదని గుర్తుచేశారు.బంగాలీ భాష లేకపోతే జాతీయ గీతం ఏ భాషలో రాసేవారు: మమతాబీజేపీని విమర్శిస్తూ, వారి పూర్వీకులు జైలు నుంచి బయటపడటానికి హామీ ఇచ్చిన 'బ్రిటీష్ ఏజెంట్లు' అని మమతా అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో బంగాలీలు పోషించిన పాత్రను ప్రజలు మర్చిపోయేలా చేయడానికి బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. రాసేవారని, బంగాలీల చారిత్రక పాత్రను ప్రజలు మరచిపోవాలని వారు కోరుకు ంటున్నారని అన్నారు. ఈ భాషాపరమైన ఉగ్రవాదాన్ని మేం సహించం అని ఉద్ఘాటించారు.ప్రజల కోసం తన ప్రభుత్వం అనేక సామాజిక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందని మమతా పేర్కొన్నారు.

## సిద్దిపేటలో ఇలాంటి వర్షం ఎన్నడూ పడలేదు




**మెదక్, సిద్దిపేట** సిద్దిపేట జిల్లాల వాసులను భారీ వర్షాలు, వరదలు అతలాకుతలం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు నేతృత్వంలోని బీఆర్ఎస్ బృందం వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తోంది. ఎమ్మెల్యే హరీశ్ రావు టీం ముందుగా మెదక్ జిల్లాలోని రాజాపేట గ్రామంలో వరదలో చిక్కుకొని చనిపోయిన సత్యం కుటుంబాన్ని పరామర్శించడంతోపాటు పలు ప్రాంతాల్లో పరిస్థితిని దగ్గరుండి సమీక్షించారు. అనంతరం సిద్దిపేట పట్టణ కేంద్రంలో లోతట్టు ప్రాంతాలను ఎమ్మెల్యే హరీశ్ రావు పరిశీలించారు.ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేని విధంగా సిద్దిపేటలో 10 సెంటీమీటర్ల వర్షం పడిందన్నారు. తొగుట మండలంలో 20 సెంటీమీటర్ల వర్షం పడి ప్రజలు ఇబ్బంది పడ్డారని.. గత 20 సంవత్సరాలలో సిద్దిపేటలో ఇలాంటి వర్షం ఎప్పుడు పడలేదన్నారు. భారీ వర్షం వల్ల సిద్దిపేటలో పలు కాలనీలు జలమయమ య్యాయని..అనంతరం సిద్దిపేట సిద్దిపేటలో వచ్చిన వరదను తగ్గించడానికి నర్సాపూర్ చెరువుకు ఒక మీటర్ తొలిగించామని స్పష్టం చేశారు.నర్సాపూర్ చెరువు నీటిని శనిగరం వాగు, మందపల్లి వాగువైపు మళ్లించాం. భవిష్యత్తులో వరద వచ్చినపుడు ఎలా ముందస్తు చర్యలు చేపట్టాలో ఇంజనీరింగ్ అధికారులు ప్రణాళికలు చేయాల ని సూచించామన్నారు. ప్రజలు కూడా సహకరించాలని ఈ సందర్భంగా హరీశ్ రావు కోరారు.లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..నాలాలు కబ్జాలు చేసి సెట్ బ్యాక్ లేకుండా ఇల్లు కట్టడం వల్ల ఇలాంటి ఇబ్బందులు వస్తాయి. పలు కాలనీలు జలమయమ య్యాయని నాలాలు కబ్జాలు చేసి ఇల్లు నిర్మించుకున్న తర్వాత వరదలు వస్తే బాధపడితే ఎలా..? అన్నారు. లోతట్టు ప్రాంతా లలో తక్కువ ధరకు వస్తున్నాయని ఇల్లు నిర్మించుకునే విషయంలో ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. రానున్న రోజుల్లో ప్రజలు సెట్ బ్యాక్ లేకుండా ఇల్లు నిర్మించుకోకూడదని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ప్రజలు ఆందోళన చెందొద్దని మున్సిపల్ అధికారులు ఎప్పటికప్పుడు పరవేక్షణ చేయాలన నిర్దేశించినట్టు హరీశ్ రావు చెప్పారు.

## వరదలు ముంచెత్తుతుంటే మూసీ సుందరీకరణపై సమీక్షనా




**రాజన్న సిరిసిల్ల :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర వ్యాప్తంగా వరదలు ముంచెత్తుతుంటే.. మూసీ సుందరీకరణపై సమీక్షనా.. అంటూ రేవంత్ రెడ్డిపై కేటీఆర్ నిప్పులు చెరిగారు. సిరిసిల్లలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.రాబోయే నాలుగు రోజుల పాటు వర్షాలు విస్తారంగా కురుస్తాయని వాతావరణ శాఖ చెబుతుంది. ఈ భారీ వర్షాలు, వరదలకు ప్రజలు అవస్థలుప పడుతుంటే.. సీఎం రేవంత్ రెడ్డేమో నిన్న మూసీ సుందరీకరణ మీద రివ్యూ చేసినట్టు చూశాం. ఇవాళ్నేమో రాష్ట్రానికి ఒలింపిక్ ఎట్ల తేవాలని చర్చిస్తున్నట్టు ఇందాకనే టీవీల్లో చూశాం. రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడెల్ వాయించుకుంటూ కూర్చున్నాడట.. అలా రాష్ట్రం వరదల్లో ఉంటే మూసీ సుందరీకరణ ముఖ్యమా..? రాష్ట్రానికి ఒలింపిక్ తేవాలని చర్చ చేయడం ముఖ్యమా..? ప్రస్తుతం పంట నష్టం ఎంత జరిగింది. ఆస్తి, ప్రాణ నష్టం ఎంత జరిగింది. ఎంత మంది విపత్తుల్లో ఉన్నారు అని చూడడం ముఖ్యమా అని కేటీఆర్ ప్రశ్నించారు.కేసీఆర్ హయాంలో మంచిర్యాల, భూపాలపల్లి జిల్లాల్లో వరదలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు హెలికాప్టర్‌లను పంపి సామాన్యుల ప్రాణాలను కాపాడడం జరిగింది. ఇవాళ మన రాష్ట్రానికి చెందిన హెలికాప్టర్లు బీహార్ ఎన్నికల ప్రచారంలో తిరుగుతున్నాయి. ఇంకా ఎక్కడెక్కడ్నో తిరుగుతున్నయ్ తప్ప సామాన్యులకు అందుబాటులో లేవు. ఖమ్మంలో వరదలు వస్తే పట్టించున్న నాథుడు లేడు. ముగ్గురు మంత్రులున్నా ఖమ్మం జిల్లాకు హెలికాప్టర్‌ను పంపలేదు. చివరకు ఇవాళ నర్మాలలో చిక్కుకున్న ఐదుగురిని ఎన్డీఆర్ఎఫ్ హెలికాప్టర్ వచ్చి కాపాడింది. ఒక వ్యక్తి వరదలో కొట్టుకుపోయాడు. కొంత ఆస్తి నష్టం, పంట నష్టం కూడా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని ఉంటే ఇంత నష్టం జరిగి ఉండకపోయేది. ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళిక లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని ఎక్కడైతే పంట నష్టం జరిగిందో అక్కడ ఎకరానికి రూ. 25 వేలు పరిహారం ఇవ్వాలి. ప్రాణ నష్టం జరిగిన కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలి. కూలిపోయిన ఇండ్లకు వాటి స్థానంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## ఓట్లను దొంగిలిస్తే బిహార్ ప్రజలు ఊరుకోరు వారికి తోడుగా నేనున్నా: రాహుల్



**న్యూ ఢిల్లీ :** బీజేపీ, ఎన్నికల సంఘం ఓట్లను దొంగిలిస్తే బిహార్? ప్రజలు ఊరుకోరని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. బిహార్ ఓటర్ల జాబితా నుంచి 65 లక్షల మంది పేదల పేర్లు తొలగించారని పేర్కొన్నారు. ఓట్ల చోరీ జరిగిందని నిరూపించేందుకు భవిష్యత్‌లో మరిన్ని ఆధారాలు చూపిస్తానని చెప్పారు. గురు వారం బిహార్‌లోని సీతామఢీలో నిర్వహించిన ఓటర్ అధికార్ యాత్రలో పాల్గొన్న రాహుల్ గాంధీ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.' బిహార్‌లో ఓట్ల దొంగిలించడాని ప్రయత్నిస్తున్నారని మాకు తెలుసు. బిహార్ ప్రజలు తెలివైనవారు. అలాగే జాగ్రత్తగా కూడా ఉన్నారు. బీజేపీ, ఎన్నికల కమిషన్ బిహార్?లో ఒక్క ఓటును కూడా దొంగిలించనివ్వరని తెలుసుకోవాలి. మేం ఇక్కడ ఓటర్ అధికార్ యాత్రలో ప్రారంభించాం. బీజేపీ, ఈసీ కలిసి మీ గొంతును అణచివేయాలని అనుకుంటు న్నారు. అందుకే పేదల ఓట్లను దొంగిలిస్తు న్నారు. మీకు తోడుగా నేను నిలబడతా. వారు మీ హక్కులను ఎప్పటికీ అణచివేయలేరు. ఇది కేవలం ఓటు హక్కు గురించి కాదు. ఎందుకంటే ఓటు పోతే భారత్?లోని పేద ప్రజలకు ఏం మిగలదు. ఓటుతో మొదలై తర్వాత రేషన్ కార్డ్, భూమి అలా ప్రతిదీ పోతుంది' అని రాహుల్ గాంధీ తెలిపారు.ఈ యాత్రలో బిహార్ ప్రజలు మాకు తోడుగా ఉన్నారని రాహుల్ గాంధీ అన్నారు.' 'ఈ యాత్రలో చిన్న పిల్లలు కూడా వస్తున్నారు. వారు నా చెవిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఓట్లను దొంగలించారని చెబుతున్నారు. కర్ణాటకలో బీజేపీ ఓట్లను దొంగిలించిందని మేం రుజువు చేసి నిరూపించాం. దీనికి ముందు, బీజేపీ, ఎన్నికల సంఘం కలిసి ఓట్లను దొంగిలిస్తున్నానయి నేను ఎప్పుడూ చెప్పలేదు. ఇప్పటివరకు, నేను కర్ణాటకకు మాత్రమే రుజువు ఇచ్చా. రాబోయే కాలంలో, లోక్‌సభ ఎన్నికలు, హరియాణా ఎన్నికల్లో కూడా ఓట్ల చోరీ జరిగిందిని ఆధారాలు ఇస్తా. బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఓట్లను దొంగిలించడం ద్వారా ఎన్నికల్లో గెలుస్తాయని మేం నిరూపిస్తా' అని రాహుల్ గాంధీ అన్నారు.

# వరద బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి హామీ





**మెదక్ ఆగస్టు 28 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** ఇప్పటికే జిల్లాకు కోటి రూపాయలు వరద సహాయం అత్యధిక నిధుల మంజూరు కి ప్రభుత్వం సిద్ధంగా ఉంది హవేలీఘనపూర్ మండలం సర్ధన గ్రామానికి చెందిన బాధితులకు పరామర్శవరదల్లో చిక్కుకున్న వారిని రక్షించడానికి విపత్తు నిర్వహణ, ఆర్మీ బృందాలు క్షేత్రస్థాయిలో రంగంలోకి ఉన్నాయిభారీ వర్షాలు వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులు, బ్రిడ్జస్ తాత్కాలికి మరమ్మతులు చేపట్టాం. ప్రజలు అధైర్య పడవద్దు పాలనయంత్రాంగం అండగా ఉంది రాష్ట్ర కార్మిక మైనింగ్ శాఖ మరియు మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో భారీ వర్షాలు వరదల కారణంగా జిల్లా యంత్రాంగంతో సమీక్ష సమావేశంవరద బాధితులను అన్ని విధాల ఆదుకుంటామని వరద సహాయక చర్యలపై ఇప్పటికే కోటి రూపాయలు మంజూరు చేశామని అత్యధిక నిధుల మంజూరు కి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, ప్రత్యేక అధికారి డాక్టర్ హరీష్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, ఇతర శాఖల జిల్లా అధికారులతో మెదక్ జిల్లా భారీ వర్షాలు వరదలు సహాయక చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఒరిస్సాలో ఏర్పడిన ఉపరితల ద్రోని వలన మెదక్ జిల్లా వ్యాప్తంగా అధిక వర్షాలు కురుస్తున్నాయన్నారు 40 సంవత్సరాలలో మెదక్ జిల్లాలో ఇంత మేరకు అత్యధిక భారీ వర్షపాతం చూడలేదన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వరదల వలన ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకూడదని తక్షణ సహాయక చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశించినట్లు వివరించారు. పునరావాస కేంద్రాల్లో వరద బాధితులకు జిల్లా యంత్రాంగం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. వరద నీరు చేరి బిల్లింగ్ పైకి చేరుకున్న ప్రజలను హెలికాప్టర్ ద్వారా తరలించాలని మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనపల్లి రోహిత్ రావు విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని వాతావరణ ప్రతికూల ప్రభావంతో హెలికాప్టర్ వెళ్లలేని పరిస్థితి నెలకొందని చెప్పారు. విపత్తు నిర్వహణ బృందం సహాయక చర్యలు నిమగ్నమై వారిని పునరావస్ కేంద్రాలకు తరలించడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి. ఏ సమయంలోనైనా మెదక్ జిల్లాకు రావడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. జిల్లా అధికారులు సమస్యనైనా తన దృష్టికి తీసుకురావాలని వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతామని వివరించారు.అనంతరం ఇరిగేషన్ వ్యవసాయ శాఖ, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖల వారీగా వరద నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలోజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రకృతి విపత్కర పరిస్థితిలను సమర్ధవంతంగా ఎదుర్కోవడానికి జిల్లా పాలన యంత్రాంగం అప్రమత్తంగా ఉందన్నారు.మెదక్ జిల్లా భారీ వర్షాలు వరద ఉధృతిపై హవేలి ఘనపూర్ మండలం జలదిగ్బంధంలో చిక్కుకుందనిఅత్యధికంగా 300 మిల్లీమీటర్లు మీటర్స్ వర్షపాతం నమోదయిందని తెలిపారు.పాపన్నపేట నిజాంపేట్ శంకరంపేట్, రామాయంపేట మండలాల్లో 200 మిల్లి మీటర్ల వర్షపాతం నమోదయింది అన్నారు. ఎస్డిఆర్ఎఫ్ (03) బృందాల సిద్ధంగా ఉన్నాయని, 40 మంది ఆర్మీ బెటాలియన్ రంగాల్లో ఉందన్నారు, రామాయంపేటలో వరద ఉధృతి వలన మిషన్ భగీరథ పైప్లైన్ డ్యామేజ్ అవ్వడం జరిగిందని వెంటనే పునరుద్ధరించడం జరిగిందన్నారు. పంచాయతీరాజ్ , రోడ్ల భవనాల శాఖ,ఇరిగేషన్ వరద నష్టాలను శాఖలు. తాత్కాలిక మరమ్మత్తులపై దృష్టి సారించారని, వరద ఉధృతి తగ్గిన వెంటనే . శాశ్వత మరమ్మత్తులపై చర్యలు చేపడతామన్నారు. ఆర్డీవోలుమండల ప్రత్యేక అధికారులు, పోలీస్ యంత్రాంగం ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తూ సహాయక చర్యలు నిమగ్నమై ఉందన్నారు అనంతరం మంత్రివర్యులు పునరావాస కేంద్రాలలో ప్రజల సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు, హెల్త్ క్యాంపును సందర్శించి ఎటువంటి అనారోగ్య పరిస్థితి తలెత్త కుండా చికిత్సలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# చేగుంట గ్రామంలో ఇటీవల మరణించిన చింతాల రాజవ్వ కుటుంబానికి సహాయం




**చేగుంట ఆగస్టు 28 మెదక్ టుడే న్యూస్** లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో పాస్ట్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్, క్లబ్ ట్రెజరర్ కొండ్రు నాగేశ్వర్ సహకారంతో చేగుంట గ్రామానికి చెందిన చింతాల రాజవ్వ ఇటీవల మరణించింది. వారిది ఎంతో పేద కుటుంబం. కుమారుడు సైతం వికలాంగుడు. ఇట్టి విషయాన్ని గ్రహించిన లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట మిత్రులు తుమ్మ శ్రీనివాస్, ట్రెజరర్ కొండ్రు నాగేశ్వర్,సహకారంతో తో 50 కిలోల బియ్యం, శంభుని శ్రీనివాస్, పుల బోయిన నాగరాజు, ద్యావ లింగమూర్తి సహకారంతో కిరాణా సరకులు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ లయన్ శంభుని శ్రీనివాస్, క్లబ్ సెక్రటరీ పులబోయిన నాగరాజు, ట్రెజరర్ కొండ్రు నాగేశ్వర్,పాస్ట్ ప్రెసిడెంట్లు మనోహర్ రావు, డి స్ ద్యావ లింగమూర్తి, సబ్యులు న్యాల పల్లి సతీష్ కుమార్,భోగ రాజు, పులబోయిన రవి కుమార్,పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన యువ నాయకుడు సండ్రుగు శ్రీకాంత్



**చేగుంట ఆగస్టు 28 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండలం చందాయిపేట గ్రామానికి చెందిన తలారి నర్సయ్య మరణించిన విషయం తెలుసుకున్న సండ్రుగు శ్రీకాంత్ దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో పబ్బ నగేష్ గుప్తా,ముజామిల్,తలారి భిక్షపతి,తలారి శంకర్,చిట్టబోయిన శివరాములు,తలారి శంకర్,చిట్టబోయిన సాయికుమార్,తలారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ నరసింహ మెదక్ జిల్లాలోని రామాయంపేట లో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన.



**- వరద బాధితులతో మాట్లాడారు . లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు సహాయక చర్యలను చేపట్టాలని ఆదేశించారు .**



**మెదక్..రామయంపేట మండలం ఆగస్టు 28 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** గత రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అతి భారీ వర్షాల వల్ల రామాయంపేట జలదిగ్బంధంలో చిక్కుకుందన్నారు . గత రెండు రోజుల నుండి భారీ వర్షాలలో చిక్కుకున్న 60 మందిని జిల్లా డిజాస్టర్ యంత్రాంగం ,రెవిన్యూ , పోలీసులు , వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కాపాడారన్నారు . ఇద్దరూ వ్యక్తులు గల్లంతయ్యారన్నారు . వరదల్లో కొట్టుకుపోయిన ఒకరి మృతదేహం లభించిందని మంత్రి వెల్లడించారు . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం పర్యవేక్షిస్తున్నారన్నారు. ప్రభుత్వం పూర్తి అప్రమత్తతో ఉందన్నారు . జిల్లా కు చెందిన ప్రభుత్వ యంత్రాంగం ప్రజలను కాపాడే పనిలో నిమగ్నమై ఉన్నారన్నారు. వరద ప్రాంతాల్లో, లోతట్టు ప్రాంతాల్లో చేపట్టిన సహాయక చర్యలపై జిల్లా కలెక్టర్, ఎస్పీ లతో మంత్రి టెలిఫోన్లో సమీక్షించారు. గత 50 ఏళ్ల లో ఇంతటి భారీ వర్షాలను చూడలేదని స్థానికప్రజలు మంత్రికి తెలిపారు. మెదక్ జిల్లాలోని రామాయంపేట లోని కామారెడ్డి రోడ్ లో ఉన్న బీసీ కాలనీ నీటి మునిగిన ఇండ్లను వరదని ఉద్రిత్తిని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పరిశీలించారు. రామాయంపేటలోని వరద ప్రభావిత ప్రాంతాలను లోతట్టు ప్రాంతాలను మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు గారితో కలిసి మంత్రి దామోదర్ రాజనర్సింహ పరిశీలించారు. లోతట్టు ప్రాంతాలలో నివసిస్తున్న స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాలలో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, వారికి నిత్యవసర వస్తువులను భోజనాలను బట్టలను బెడ్ షీట్లను అందజేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ రెవిన్యూ అధికారులను ఆదేశించారు. నిజాం పేట మల్క చెరువు , కోనాపుర్ , నందిగామ రోడ్డు లో దెబ్బ తిన్న బ్రిడ్జి , సాయి చెరువు అలుగు లను క్షేత్ర స్థాయిలో మంత్రి దామోదర్ రాజనర్సింహా పరిశీలించారు.వచ్చే రెండు మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాలలోని ప్రజలు రెవిన్యూ ,పోలీస్ ,డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బందికి సహకరించాలని మంత్రి ప్రజలకు సూచించారు. భారీ వర్షాల కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు సురక్షితమైన ప్రదేశాలలో ఉండాలని సూచించారు. దెబ్బతిన్న ఇండ్లు , పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్లు పరిశీలించారు. ప్రభుత్వం పూర్తి అప్రమత్తతో ఉందన్నారు జననష్టం జరగకుండా నష్ట నివారణ చర్యలను చేపడుతున్నామన్నారు .దెబ్బతిన్న రోడ్లను త్వరలో పునరుద్ధరిస్తామన్నారు. పంట నష్టం .ఆస్తి నష్టం అంశాలను రెవిన్యూ యత్రాంగం అంచనా లు రూపొందిస్తున్నారన్నారు . గత 50 ఏళ్ల చరిత్రలో ఇంతటి వర్షం కురవలేదన్నారు . రామాయంపేట , కామారెడ్డి, మెదక్ లలోని కొన్ని మండలాలలో, ప్రాంతాలలో సుమారు 200 మిల్లీమీటర్ల వర్ష పాతం నమోదయింద అన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందజేస్తుందని మంత్రి వెల్లడించారు. ప్రజలకు పూర్తి అండగా ప్రభుత్వ యంత్రాంగం ఉందన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహా . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రులు , రాష్ట్ర , జిల్లాస్థాయి అధికారులు నిరంతరం సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నామన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహా .ప్రచురణార్థం మెదక్ 28 ఆగస్టు 2025రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ నరసింహ మెదక్ జిల్లాలోని రామాయంపేట లో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన. వరద బాధితులతో మాట్లాడారు . లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు సహాయక చర్యలను చేపట్టాలని ఆదేశించారు . గత రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అతి భారీ వర్షాల వల్ల రామాయంపేట జలదిగ్బంధంలో చిక్కుకుందన్నారు . గత రెండు రోజుల నుండి భారీ వర్షాలలో చిక్కుకున్న 60 మందిని జిల్లా డిజాస్టర్ యంత్రాంగం ,రెవిన్యూ , పోలీసులు , వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కాపాడారన్నారు . ఇద్దరూ వ్యక్తులు గల్లంతయ్యారన్నారు . వరదల్లో కొట్టుకుపోయిన ఒకరి మృతదేహం లభించిందని మంత్రి వెల్లడించారు . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం పర్యవేక్షిస్తున్నారన్నారు. ప్రభుత్వం పూర్తి అప్రమత్తతో ఉందన్నారు . జిల్లా కు చెందిన ప్రభుత్వ యంత్రాంగం ప్రజలను కాపాడే పనిలో నిమగ్నమై ఉన్నారన్నారు. వరద ప్రాంతాల్లో, లోతట్టు ప్రాంతాల్లో చేపట్టిన సహాయక చర్యలపై జిల్లా కలెక్టర్, ఎస్పీ లతో మంత్రి టెలిఫోన్లో సమీక్షించారు. గత 50 ఏళ్ల లో ఇంతటి భారీ వర్షాలను చూడలేదని స్థానిక ప్రజలు మంత్రికి తెలిపారు. మెదక్ జిల్లాలోని రామాయంపేట లోని కామారెడ్డి రోడ్ లో ఉన్న బీసీ కాలనీ నీటి మునిగిన ఇండ్లను వరదని ఉద్రిత్తిని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పరిశీలించారు. రామాయంపేటలోని వరద ప్రభావిత ప్రాంతాలను లోతట్టు ప్రాంతాలను మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు గారితో కలిసి మంత్రి దామోదర్ రాజనర్సింహ పరిశీలించారు. లోతట్టు ప్రాంతాలలో నివసిస్తున్న స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాలలో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, వారికి నిత్యవసర వస్తువులను భోజనాలను బట్టలను బెడ్ షీట్లను అందజేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ రెవిన్యూ అధికారులను ఆదేశించారు. నిజాం పేట మల్క చెరువు , కోనాపుర్ , నందిగామ రోడ్డు లో దెబ్బ తిన్న బ్రిడ్జి , సాయి చెరువు అలుగు లను క్షేత్ర స్థాయిలో మంత్రి దామోదర్ రాజనర్సింహా పరిశీలించారు.వచ్చే రెండు మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాలలోని ప్రజలు రెవిన్యూ ,పోలీస్ ,డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బందికి సహకరించాలని మంత్రి ప్రజలకు సూచించారు. భారీ వర్షాల కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు సురక్షితమైన ప్రదేశాలలో ఉండాలని సూచించారు. దెబ్బతిన్న ఇండ్లు , పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్లు పరిశీలించారు. ప్రభుత్వం పూర్తి అప్రమత్తతో ఉందన్నారు జననష్టం జరగకుండా నష్ట నివారణ చర్యలను చేపడుతున్నామన్నారు .దెబ్బతిన్న రోడ్లను త్వరలో పునరుద్ధరిస్తామన్నారు. పంట నష్టం .ఆస్తి నష్టం అంశాలను రెవిన్యూ యత్రాంగం అంచనా లు రూపొందిస్తున్నారన్నారు . గత 50 ఏళ్ల చరిత్రలో ఇంతటి వర్షం కురవలేదన్నారు . రామాయంపేట , కామారెడ్డి, మెదక్ లలోని కొన్ని మండలాలలో, ప్రాంతాలలో సుమారు 200 మిల్లీమీటర్ల వర్ష పాతం నమోదయింద అన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందజేస్తుందని మంత్రి వెల్లడించారు. ప్రజలకు పూర్తి అండగా ప్రభుత్వ యంత్రాంగం ఉందన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహా . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రులు , రాష్ట్ర , జిల్లాస్థాయి అధికారులు నిరంతరం సహాయక చర్యలను పర్య వేక్షిస్తున్నామన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహా తెలిపారు

# జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రహదారులు దెబ్బతినడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ పరిస్థితుల్లో అత్యవసరమైతే తప్ప ఎవరూ ప్రయాణాలు చేయకూడదని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు.




**మెదక్ ఆగస్టు 28 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** చెరువులు, కుంటలు, వాగులు, కాలువలు పొంగిపొర్లుతూ ప్రమాదకరంగా ప్రవహిస్తున్నాయని, వాటి దగ్గర గుమికూడడం, నీటిని చూడటానికి వెళ్లడం లేదా అతిఉత్సాహంతో దాటడానికి ప్రయత్నించడం పూర్తిగా నివారించాల్సిందిగా ఆయన సూచించారు. ఇలాంటి చర్యలు ప్రాణ నష్టానికి దారితీసే అవకాశం ఉందని ఎస్పీ స్పష్టంచేశారు. అలాగే శిథిలావస్థలో ఉన్న పాత గృహాలలో ఎవరూ నివసించవద్దని, అలాంటి ఇళు ్లు ఎప్పుడైనా కూలిపోవచ్చని హెచ్చరించారు. ప్రజలు తాత్కాలికంగా సురక్షిత ప్రదేశాలలో ఉండి పోలీసుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని ఆయన కోరారు.జిల్లా పోలీసు శాఖ తరపున అధికారులు, సిబ్బంది అన్ని ప్రాంతాల్లో పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారని, ఎక్కడైనా అత్యవసర పరిస్థితులు తలెత్తినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.ప్రజల ప్రాణ భద్రత అత్యంత ప్రాధాన్యం కాబట్టి, అందరూ అప్రమత్తంగా ఉండి పోలీసు విభాగానికి సహకరించాలని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.

# భారీ వర్షాల దృష్ట్యా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలలకు శుక్రవారం సెలవు

**- కలెక్టర్ రాహుల్ రాజ్**




**మెదక్ ఆగస్టు 28 మెదక్ టు డే న్యూస్ ప్రతి నిది :** భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థలకు గురువారం 29.08.2025 సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్ని విద్యా సంస్థలు విధిగా సెలవు పాటించాలని సూచించారు. భారీ వర్షాల కారణంగా విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు మరియు కళాశాలలకు సెలవు ప్రకటించడం జరిగిందని కలెక్టర్ వెల్లడించారు.

# భయం గుప్పిట్లో పాపన్నపేట









**పాపన్నపేట, ఆగస్టు 28 మెదక్ టుడే న్యూస్:** వరుణుడి ప్రతాపంతో పాపన్నపేట వణికింది. రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదు కావడంతో ఎటు చుసిన వరద నీరు కనిపించింది. మంగళవారం రాత్రి నుండి బుధవారం సాయంత్రం వరకు కురిసిన భారీ వర్షానికి మెదక్,పాపన్నపేట మండల ప్రజల జన జీవనం భయం గుప్పిట్లో కోనసాగింది. పలు గ్రామాలు తడిసి ముద్దయ్యాయి. ఎల్లాపూర్ వంతెన వద్ద నీటి ప్రవాహాన్ని బుధవారం తహసీల్దార్ సతీష్ కుమార్,ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ పరిశీలించారు. వంతెన పై నీరు ప్రవహించడంతో మెదక్ - పాపన్నపేట కు బుధవారం రాత్రి నుండి రాకపోకలు బంద్ అయ్యాయి. బారాకానాల వద్ద నీటి ప్రవాహం ఎక్కువ ఉండడంతో పాపన్నపేటలో సైతం పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. సింగూరు ప్రాజెక్ట్ నుండి మళ్ళీ నీటిని విడుదల చేశారు. ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం ముందు నుండి వరద ప్రవాహం కొనసాగుతుంది. మంజీరా నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. పాపన్నపేట లోని సాలం చెరువు,పాత చెరువు,ఆయా గ్రామాల లోని చెరువులు నిండి రహదారుల పై నుండి నీరు ప్రవహిస్తుంది. పాపన్నపేట - మిన్పూర్, కుర్తివాడ - యూసుఫ్ పేట రహదారిలో నీటి ప్రవాహం,పాపన్నపేట నుండి మల్లంపేట వెళ్లే దారిలో సాలం చెరువు నిండి రహదారి పై నీరు,అర్కేల వద్ద రహదారి కోతకు గురైంది. గిరిజన తండా లకు రాకపోకలకు అంతరాయం కలిగింది.నారు వేసిన వరి పంట పొలాలు మునిగి పోయాయి. పంట పొలాలు నది చెరువుల వలే తలపించాయి. అన్నదాత కు ఈ వర్షం నిరాశను మిగిల్చింది. ఆయా గ్రామాలలో సుమారు 20 ఇండ్లు కూలిపోయాయి. బుధవారం వినాయక చవితి వేడుక సాదాసీదా గా జరిగింది.

## కుండపోత వర్షానికి కూలిన 20 ఇండ్లు

**పాపన్నపేట, ఆగస్టు 28 మెదక్ టుడే న్యూస్ :** పాపన్నపేట మండల వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షానికి జన జీవనం ఇబ్బందికరంగా మారింది. మండలం లోని పలు గ్రామాలలో 20 ఇండ్లు కూలినట్లు గురువారం తహశీల్దార్ సతీష్ కుమార్ తెలిపారు. పురాతన ఇండ్లలో ప్రజలు ఉండకూడదని,మంజీరా నది పరివాహక ప్రాంత ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికా రులు సూచిస్తున్నారు. ప్రభుత్వం తమని ఆదుకోవాలని బాధిత కుటుంబాలు కోరుతున్నాయి

## కర్షకులు అటు వైపు వెళ్లొద్దు



**పాపన్నపేట,ఆగస్టు 28 మెదక్ టుడే న్యూస్:** పాపన్నపేట మండల వ్యాప్తంగా రెండు రోజులుగా కురిసిన వర్షానికి గ్రామాలలో చెరువుల తో పాటు పంట పొలాల్లో భారీగా వరద నీరు నిలిచి ఒదని గురువారం తహసీల్దార్ సతీష్ కుమార్ అన్నారు. పలు చోట్ల వర్షానికి పంట పొలాల వద్ద నీటిలో విద్యుత్ తీగలు,స్తంభాలు నీటిలో తెగిపడితే విద్యుత్ సరఫరా అయ్యే అవకాశం ఉంటుందని,రైతులు పొలాల్లో వరద నీరు పూర్తిగా తగ్గేవరకు అటు వైపు వెళ్లవద్దని కోరారు .

# వాడ వాడలా నిలిచిన గణనాథుడు

భారతీయ పండుగల గొప్ప వైభవంలో ప్రతి పండుగలోనూ దైవికత,మానవత్వం ఒకదానితో ఒకటి కలిసిపోయి కనిపిస్తాయి. వాటిలో వినాయక చవితి ఒక ప్రత్యేకమైన కాంతిని విరజిమ్ముతుంది. ఇది కేవలం ఒక ఆచారం కాదు, కొత్త ఆశను, పునరుద్ధరణను, సమాజ ఏకత్వాన్ని మన ముందుంచే పండుగ. విఘ్నాలను తొలగించే వాడు, జ్ఞానానికి ప్రతీక అయిన గణనాథుడు మనలో విశ్వాసాన్ని నింపి సమాజాన్ని ఒకే తాటిపైకి తెస్తాడు. ఆయన పండుగలో భక్తి ఆనందం రెండూ కలిసిపోతాయి. అలంకారాలు, శోభాయమాన విగ్రహాలు, ఆచారాల అందం ఒక వైపు ఉంటే, వినాయక చవితి అసలు సారాంశం మరో వైపు మన హృదయాన్ని తాకుతుంది. మానవ శరీరంతో, గజముఖంతో ఉన్న వినాయకుడు జ్ఞానం, బలం, మేధస్సు, కరుణప్రతీక. ఆయన పెద్ద చెవులు ఓపికగా వినమని చెప్పుతాయి. ఆయన చిన్న కన్నులు ఏకాగ్రతను గుర్తుచేస్తాయి. విరిగిన ఒక దంతం జ్ఞానార్థం త్యాగం చేయమని నేర్పుతుంది. ఈ పండుగలో మనం కేవలం దేవుణ్ణి కాదు, ఒక ఆదర్శాన్ని కూడా ఆరాధిస్తున్నాం. చిన్న పిల్లలు మట్టి బొమ్మలు ఆడుకుంటూ ఆనందిస్తే, పెద్దలు భజనలు పాడుతూ గణనాథుని గుణాలను గుర్తుచేసుకుంటారు. ఈ విధంగా వినాయకుడు దైవత్వం కేవలం ఆకాశంలో కాకుండా, మన ప్రతిరోజు జీవితంలోనే ఉందని చెప్పే వారధిగా నిలుస్తాడు.నేటి వేగవంతమైన జీవనంలో ఈ పండుగ మరింత ప్రాముఖ్యత పొందింది. టెక్నాలజీ (సాంకేతికత) హడావుడి మధ్య ఈ పండుగ మన మూలాలవైపు మళ్లిస్తుంది. కుటుంబం కలిసే బంధాన్ని తిరిగి గుర్తు చేస్తుంది. పిల్లలు పెద్దల వద్ద నుంచి వినాయకుని కథలు వింటారు. పొరుగువారు ఒకరితో ఒకరు భోజనం పంచుకుంటారు. కొత్తగా కలిసినవారు కూడా ఒకే భక్తి గీతంలో కలిసిపోతారు. ఈ విధంగా తరాల మధ్య స్నేహం, బంధం బలపడుతుంది. ఆనందం, బాధ్యత కలసి నడవాలి అని వినాయకుడు నేర్పినట్లే ఈ పండుగ మనకు సమతుల్యతను గుర్తు చేస్తుంది. ఎక్కడ ఉన్నా, ఏ దేశంలో ఉన్నా గణనాథుని ఆత్మ మనల్ని ఏకం చేస్తూనే ఉంటుంది.మన సంప్రదాయం మొదటి రోజుల నుంచే వినాయకుణ్ణి ప్రతి కొత్త ఆరంభంలో ఆహ్వానిస్తారు. రైతులు విత్తనం వేసే ముందు ప్రార్థిస్తారు. విద్యార్థులు చదువులు మొదలు పెట్టే ముందు నమస్కరిస్తారు.



కుటుంబాలు కొత్త కార్యక్రమాలు మొదలు పెట్టేటప్పుడు ఆయనను పిలుస్తాయి. ప్రతి ఇంటిలో మట్టి విగ్రహాలను పూలతో, స్వీట్లతో అలంకరించి ఆరాధిస్తారు. ఆ క్షణంలో కులం, భాష, ప్రాంతం అన్నంతా మాయమైపోతాయి. మిగిలేది ఒక్కటే విశ్వాసం.మట్టి విగ్రహాల తయారీ భూమి నుండి జీవితం ఎలా పుడుతుందో సూచిస్తుంది. వాటిని నిమజ్జనం చేయడం సృష్టి-లయ చక్రాన్ని గుర్తు చేస్తుంది. మోడకాలు, లడ్డూలు సమర్పించడం జీవితం తీపి పట్ల కృతజ్ఞతగా నిలుస్తుంది. పిల్లలు పాటలు పాడతారు. పెద్దలు వినాయకుని గుణాలను గుర్తు చేస్తారు. ఈ విధంగా ఈ పండుగ సంస్కృతి, ఆధ్యాత్మికత కలిసిన వేడుకగా మారుతుంది.హైదరాబాద్ వంటి నగరాల్లో ఈ పండుగ మరింత వైభవంగా కనిపిస్తుంది. ఖైరతాబాద్ గణేశుడు, ముషీరాబాద్ ఉత్సవాలు, దిల్‌సుఖ్‌నగర్ ు సమాజం ఏకం అయ్యే ప్రదేశాలు. ఇవి మతపరమైన కేంద్రాలే కాదు, కళ, సంగీతం, సాంఘిక జీవితం కలిసే వేదికలు కూడా.ఈ పండుగ సేవా కార్యక్రమాలకు వేదికగా కూడా నిలుస్తోంది. పండాళ్లలో రక్తదానం,ఆరోగ్య శిబిరాలు,పేదలకు అన్నదానం జరుగుతున్నాయి. ఇలా వినాయక చవితి భక్తిని దయతో కలిపి చూపిస్తోంది. ఇటీవల పర్యావరణ చైతన్యం కూడా ఈ పండుగలో భాగమైంది. ప్లాస్టర్ విగ్రహాల వల్ల కలిగిన నష్టాన్ని తగ్గించడానికి పౌరులు మట్టి విగ్రహాలను తయారు చేస్తున్నారు. పిల్లలకు పసుపు, మట్టి, సహజ రంగులతో వినాయకుణ్ణి మలచడం నేర్పిస్తున్నారు. నిమజ్జనానికి ప్రత్యేక కుంటలు ఏర్పాటుచేశారు. ఈ విధంగా ప్రకృతి రక్షణతో పండుగ జరుపుతున్నారు.తెలంగాణలో ప్రత్యేకంగా కనిపించే లడ్డూ వేలం కూడా ఈ పండుగలో భాగం. వందల కిలోల లడ్డూలను ప్రసాదంగా వేలం వేస్తారు. బాలాపూర్, ఖైరతాబాద్ లడ్డూ వేలాలు కేవలం ధన ప్రతిష్ట కాకుండా సమాజ గౌరవానికి ప్రతీకలు. వీటి ద్వారా వచ్చిన డబ్బు విద్యా, సేవా కార్యక్రమాలకు వినియోగిస్తారు.నేటి కాలంలో పండుగ అవగాహన వేదికగా కూడా మారింది. నీటి సంరక్షణ,వృక్షారోపణ,ప్లాస్టిక్ వ్యతిరేక ప్రచారాలను చూపిస్తున్నారు. విద్యార్థులు, యువజన సంఘాలు ర్యాలీలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. వినాయకుడు ఒకప్పుడు విఘ్నాలను తొలగించే దేవుడైతే, ఇప్పుడు పర్యావరణ నిర్లక్ష్యాన్ని తొలగించే ప్రేరణగా నిలుస్తున్నాడు.పండుగలో ముఖ్యంగా కనిపించేది విగ్రహాల వైభవం కాదు, సమాజం కలిసే ఆత్మీయత. వీధుల్లో భక్తి గీతాలు, పూల వాసనలు, స్వీట్ల పరిమళయి కలిసిపోతాయి.అందరూ ఒకే గణనాథుని ఆశీర్వాదంలో భాగమవుతారు. ధనవంతుడైనా, పేదవాడైనా, చిన్నవాడైనా, పెద్దవాడైనా గణనాథుని ముందు అందరూ సమానమే. ఈ విధంగా వినాయక చవితి కొన్ని రోజుల పండుగ మాత్రమే కాకుండా జీవితాంతం కరుణ, ధైర్యం, విశ్వాసం నింపుతుంది.అందువల్ల వినాయక చవితి ఒక సాధారణ ఆచారం కాదు. ఇది విశ్వాసం, బాధ్యత, ఆనందం, కరుణ కలిపిన ఒక శాశ్వత జ్ఞాపకం. గణనాథుడు ఇళ్లలో, మనసుల్లో ఆహ్వానించబడినంతకాలం ఈ పండుగ కాంతి నిత్యంగా వెలుగుతూ మనల్ని జ్ఞానం, సమూహాభివృద్ధి వైపు నడిపిస్తుంది.

డా. చిటికెన కిరణ్ కుమార్

# సరుకులు అందజేత



**పాపన్నపేట,ఆగస్టు 28 మెదక్ టుడే న్యూస్:** భారీ వర్షాలతో నాగ్సన్ పల్లి గ్రామంలో జనావాసాల్లోకి నీరు చేరి మనుగడ కష్టమైందని తెలంగాణ రాష్ట్ర జాగృతి బీసీ సెల్ అధ్యక్షుడు ఎత్తిరి మారయ్య అన్నారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆదేశాల మేరకు గురువారం నాగ్సన్ పల్లి గ్రామంలో 20 మంది కుటుంబాలకు సుమారు ఆరు రోజులకు సరిపడ నిత్యావసర సరుకులను అందించారు. వర్షంతో నష్టపోయిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు .

## భాను ప్రకాష్ కు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పరామర్శ..!

**తిరుపతి ఆగస్టు.28:** తిరుపతి రూరల్ మండలం కేసీ పేట గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత రామ్మూర్తి రెడ్డి కుమారుడు భాను ప్రకాష్ రెడ్డి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆ విషయం తెలుసుకున్న చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి భాను ప్రకాష్ రెడ్డిని పరామర్శించారు.

## పెన్షన్లు పంపిణీకి సన్నద్ధం కావాలి జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం :**అనంతపురం జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ 1న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీకి సన్నద్ధం కావాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.అనంతపురంలోని కలెక్టరేట్ క్యాంపు కార్యాలయంలో గురువారం జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పెన్షన్లు పంపిణీ, రేషన్ పంపిణీలో ఎలాంటి జాప్యం, అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు

## అంగళ్ళు జనసేన పార్టీ ఆఫీసు లో జనసేన టీం మెంబెర్స్ అందరికీ పల్లెబాట ప్రోగ్రాం ఆర్గనైజర్స్ గా గుర్తింపు...

**మదనపల్లి :**అంగళ్ళు జనసేన పార్టీ ఆఫీసు లో గురువారం సాయంకాలం పల్లెబాట జనసేన టీం మెంబెర్స్ అందరూ మీటింగ్ లో పాల్గొని...శెట్టి రాజేష్ గారిని పల్లెబాట ప్రోగ్రాం కి కురబలకోట మండల అధ్యక్షులు గా ఎన్నుకున్నారు..ఆ తరవాత శెట్టి రాజేష్ మాట్లాడుతూ టీం మెంబెర్స్ అందరికీ పల్లెబాట ప్రోగ్రాం ఆర్గనైజర్ గా గుర్తిస్తూ అందరికీ పదవులు ఇవ్వడం జరిగింది..ఇందులో గ్రామ కమిటీలో ... తెట్టు1 గ్రామ కమిటీ అధ్యక్షులు గా భరత్ నాయక్, తెట్టు2 గ్రామ కమిటీ అధ్యక్షులు గా రామచంద్ర రాజోళ్ళ, అగళ్ళు గ్రామ అధ్యక్షులుగా కాకర్ల సుధీర్, కనసానివారి పల్లి గ్రామ అధ్యక్షులు గా పత్తే హరిబాబు,నందిరెడ్డి గారిపల్లి గ్రామ అధ్యక్షుడు గా పూల రామచంద్ర అదేవిధంగా గా మండల కమిటీ లో పల్లెబాట మండల అధ్యక్షులు గా శెట్టి రాజేష్, మండల ప్రధాన కార్యదర్శి గా జన్నె అంజి, మండల పల్లెబాట ప్రోగ్రాం ఆర్గనైజర్స్ గా శెట్టి చంద్రశేఖర్ మరియు బండపల్లి ఉదయ్, మండల కమిటీ మేనేజర్ గా కోసూరి రెడ్డి శేఖర్, మండల కమిటీ సలహాదారులు గా బిజినేముల జబిబుల్ల మరియు శెట్టి రంగనాథ్, మండల మీడియా కన్వీనర్ బండి వినోద్ కుమార్, మండల సోషల్ మీడియా %ు% రఘుపతి రుక్మంగ్ధ, మండల జనసేన యూత్ లీడర్ గా నేరుసుపల్లి అనిల్ కుమార్,మండల ట్రాన్స్పోర్ట్ ఇన్చార్జి గా ఇమ్రాన్ ను ఎన్నుకున్నారు...అదేవిధంగా ఈరోజు తంబళ్లపల్లె నియోజక వర్గం లో కొందరు సాఫ్ట్వేర్లు బాలినేని రాంబాబు, రమేష్, లక్ష్మి నారాయణ నీ జనసేన పార్టీ లోకి తీసుకోవడం జరిగింది అని మండల అధ్యక్షులు శెట్టి రాజేష్ గారు చెప్పుకొచ్చారు.

# రామగిరిలో నేడు ఎన్టీఆర్, పరిటాల రవి కాంస్య విగ్రహాల ఆవిష్కరణ
## పరిటాల రవి జయంతి సందర్భంగా విగ్రహాల ఆవిష్కరణ

**అనంతపురం :**పెనుకొండలో పరిటాల రవి కాంస్య విగ్రహావిష్కరణకు ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ కు ఆహ్వానం లేఖ అందించారు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్, మాజీ మంత్రి పరిటాల రవీంద్ర కాంస్య విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ పిలుపునిచ్చారు. రామగిరి మండల కేంద్రంలో ఈనెల 29వ తేదీన పరిటాల రవి జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అదే రోజు పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్, పరిటాల రవీంద్ర కాంస్య విగ్రహాలను ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు. పార్టీ కార్యాలయం వద్ద మెగా రక్తదాన శిభిరం, వైద్య శిబిరాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. పరిటాల రవి జయంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు కూడా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొనడానికి టిడిపి నాయకులు, కార్యకర్తలు పరిటాల అభిమానులు పెద్ద ఎత్తున తరలి రావాలని వారు పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులకు ఆరాధ్య దైవమైన ఎన్టీఆర్, అనంతపురం జిల్లా ప్రజల అభిమాన నాయకుడు పరిటాల రవీంద్ర విగ్రహాలు ఏర్పాటు చేయాలని చాలా రోజుల నుంచి కార్యకర్తలు విజ్ఞప్తి చేస్తున్నారని.ఈ నేపథ్యంలోనే ఈ విగ్రహాల ఏర్పాటు జరుగుతోందన్నారు. పరిటాల రవి



జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని. ప్రతి ఒక్కరూ తరలివచ్చి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు పెనుకొండలో 30వ తేదీన పరిటాల రవీంద్ర విగ్రహావిష్కరణ చేస్తున్న నేపథ్యంలో ఆ కార్యక్రమానికి హాజరు కావాలని ఎమ్మెల్యే సునీతను ప్రత్యేకంగా ఆహ్వానించారు.ఈనెల 30వ తేదీ పరిటాల రవీంద్ర జయంతి సందర్భంగా పెనుకొండలో పరిటాల రవి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. పెనుకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటాపురం గ్రామానికి వెళ్లి ఎమ్మెల్యే సునీతకు ఆహ్వాన పత్రిక అందజేశారు. పరిటాల రవి జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా మంత్రి సవితకు పరిటాల సునీత,

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI, MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail medaktoday89@gmail.com-cll, 9948265095-9494117870..Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, medaktoday89@gmail.com 9948265095..